TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి గొంతుక తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ
7095686969
ఎడిటర్ : గుండ రాజు
96763 33440

RNI: TELTEL12349
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : సంచిక : 43 5- 5 - 2024 ఆదివారం పేజీలు : 6 వెల.4/-

## వామపక్షాలకు కేసీఆర్ సవాల్

### కాంగ్రెస్ వైపా.. కార్మికుల వైపా?

- బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా నేడు రోడ్ షో
- ఐబీ చౌరస్తాలో కార్నర్ మీటింగ్
- సింగరేణిని ముంచేందుకు బీజేపీ, కాంగ్రెస్ ఏకమవుతున్నాయి
- మీరు కాంగ్రెస్ వైపా? కార్మికుల వైపా? చెప్పాలే
- వామపక్షాలకు గులాబీ బాస్ సవాల్



గులాబీ దళపతి కేసీఆర్ పోరుబాట (బస్సు యాత్ర) కొనసాగుతోంది. ఎన్నికల సంఘం విధించిన 48గంటల నిషేధం అనంతరం నిన్న గోదావరి ఖనిలో ప్రచారం నిర్వహించారు. రాత్రి అక్కడే బస చేశారు. ఇక నేడు (శనివారం) మంచిర్యాల జిల్లాలో తన పర్యటనను కొనసాగించన్నారు. జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరాస్తాలోని సాయంత్రం ఆరు గంటలకు ఈ రోడ్ షో ప్రారంభం కానుంది. అనంతరం జరిగే కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్ ప్రసంగం ఉంటుంది.

**ఎవరివైపో చెప్పాలే.. వామపక్షాలకు సవాల్**

సింగరేణి గనుల సాక్షిగా, నల్ల బంగారాలైన కార్మికుల సాక్షిగా వామపక్ష పార్టీలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సూటిగా సవాల్ విసిరారు. 'మీరు కాంగ్రెస్ వైపా? కార్మికుల వైపా?' అని నిలదీశారు. ఇప్పుడు సింగరేణిని ముంచటానికి బీజేపీ, కాంగ్రెస్ ఏకం అవుతున్నాయి. అధిక ధరల ఆస్ట్రేలియా బొగ్గు తెచ్చి.. తెలంగాణకు అంటగట్టి, సింగరేణిని సర్వనాశనం చేయాలనుకుంటున్న మోదీ దోస్త్ అదానీకి రేవంత్ రెడ్డి రెడ్ కార్పెట్ పరుస్తున్నరు. సింగరేణిని నిండా ముంచాలని చూస్తున్నరు. దీనిపై వామపక్ష నేతలు తమ వైఖరి చెప్పాలి అంటూ గోదావరిఖనిలో సవాల్ విసిరారు.

## జగన్‌ను నమ్మితే ముద్దులు.. పిడిగుద్దులు

### ప్రజలకు ఏమీ మిగలదు



- సైకో జగన్ చేతిలో ప్రజల భూములు
- ఆస్తులు మీవీ... పెత్తనం జగన్‌ది
- జగన్ నవరత్నాలు అంటే ఇవేనని కొత్త అర్థం
- దర్శి ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు ఫైర్

ప్రతిపక్ష నేతగా ముద్దులు పెట్టిన జగన్.. అధికారంలోకి వచ్చాక ప్రజలపై పిడిగుద్దుల వర్షం కురిపించారని టీడీపీ అధినేత చంద్రబాబు ఎద్దేవా చేశారు. పింఛను ₹2 వేలకు పెంచింది టీడీపీ ప్రభుత్వ హయాంలోనే అన్నారు. మన మేనిఫెస్టో కళకళ.. జగన్‌ది విలవిల అని వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో శనివారం ప్రకాశం జిల్లా దర్శిలో నిర్వహించిన రోడ్ షోలో మాట్లాడుతూ.. ప్రజల భూములపై జగన్ పెత్తనమేంటని, పట్టాదారు పాసు పుస్తకాలపై ఆయన ఫొటో ఎందుకని ప్రశ్నించారు.

**అధికారంలోకి రాగానే జే బ్రాండ్ నిషేధం**

నేను సంక్షేమ పథకాలు ఇవ్వలేదని జగన్ అంటున్నారని, బడ్జెట్‌లో 19 శాతం సంక్షేమానికి ఖర్చు చేశా అని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 10 శాతం మాత్రమే ఇచ్చారన్నారు. అధికారంలోకి రాగానే జే బ్రాండ్ మద్యం నిషేధిస్తామని, నాణ్యమైన లిక్కర్‌ను తక్కువ ధరకు అందిస్తామన్నారు. జగన్ ఫొటో ఉన్న పాసు పుస్తకాలను చించిపారేయాలన్నారు. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తీసుకొచ్చారు.. ప్రజల భూములను జగన్ తన దగ్గర పెట్టుకుంటారట అని విమర్శించారు.. భూమి రికార్డులను ప్రైవేట్ సంస్థకు ఇచ్చారని, మీ భూమి ఇప్పుడు సైకో జగన్ గుప్పిట్లో ఉందన్నారు. సైకో అందరి మెడలకు ఉరితాడు వేశారు. జగన్ ఎప్పుడు లాగితే అప్పుడు మీ ప్రాణం పోతుందన్నారు. మీ భూమిని మీకు ఇప్పించే బాధ్యత నాది అని స్పష్టం చేశారు. వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న అవినాష్ రెడ్డి చిన్న పిల్లాడని జగన్ చెబుతున్నారని.. అలా అయినప్పుడు పలకా బలపం ఇచ్చి స్కూలుకు పంపించాలని ఎద్దేవా చేశారు.

**జగన్ నవ రత్నాలపై చంద్రబాబు సెటైర్లు**

1. ఇసుక మాఫియా
2. జే బ్రాండ్ మద్యం
3. భూ మాఫియా
4. మైనింగ్ మాఫియా
5. హత్యా రాజకీయాలు
6. ప్రజల ఆస్తుల కబ్జా
7. ఎర్ర చందనం, గంజాయి
8. దాడులు, అక్రమ కేసులు
9. శవ రాజకీయాలు

## అవినీతిపరులను వదలం

- తప్పుచేస్తే ఎవరైనా జైలుకే
- ఇందులో రాజీ పడేది లేదన్న ప్రధాని మోదీ



అవినీతిపరులను ఎన్డీఏ సర్కారు బట్టబయలు చేసిందని, రాబోయే అయిదేళ్లలో అవినీతిపరులపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. జార్ఖండ్‌లోని గుమ్లాలోని సిసాయిలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్,ఇండియా బ్లాక్ పార్టీలు అవినీతిపరులకు మద్దతుగా ర్యాలీలు తీస్తున్నట్లు ఆరోపించారు. జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్‌ను ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ సీఎం జైల్లో ఉన్నాడని, అవినీతిని అంతం చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాబోయే అయిదేళ్లలో అలాంటి వారిపై లీగల్ చర్యలు తీసుకుంటామన్నారు.

ఇండియా కూటమి నేతలు పీకల్లోతు అవినీతిలో మునిగిపోయారని, అవినీతిపరులకు మద్దతగా వాళ్లు ఢిల్లీ, రాంచీల్లో ర్యాలీలు నిర్వహిస్తున్నారన్నారు. వాళ్ల నిజ స్వభావాన్ని వాళ్లే బయటపెట్టుకుంటున్నారన్నారు. గిరిజన జిల్లాలు వెనుకబడిపోవటానికి కాంగ్రెస్ పార్టీయే కారణమన్నారు. 2004 నుంచి 2014 మధ్య కాలంలో ఆహార ధాన్యాలను కేవలం గోడౌన్లకే పరిమితం చేసినట్లు ఆరోపించారు. దీని వల్ల గిరిజన పిల్లలు ఆకలి బాధతో చనిపోయినట్లు చెప్పారు. పేదలకు ఉచిత రేషన్ ఇచ్చే స్కీమ్‌ను ఎవరూ అడ్డుకోలేరని ప్రధాని మోదీ అన్నారు. పేదల ప్రజలకు ఇంటర్నెట్ అందే సౌకర్యాన్ని ఎన్డీఏ సర్కారు కల్పించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇంటర్నెట్ కేవలం ధనికులకు మాత్రమే అందుబాటులో ఉండేదన్నారు. ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ మావోయిస్టు సమస్యపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

## రుణమాఫీ చేస్తాం

### ముక్కు నేలకు రాస్తావా?

- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సీఎం రేవంత్ సవాల్
- ఆగస్ట్ 15లోగా రుణమాఫీ కచ్చితంగా చేసి చూపిస్తాం
- తెలంగాణకు మామా అల్లుళ్ల పీడ దూరం చేస్తాం
- బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే
- ఒకరేమో చిల్లి గవ్వ ఇవ్వరు..
- మరొకరేమో ఏడు లక్షల అప్పుతో టోకరా
- ఈ ఫైనల్ ఎన్నికల్లో గుజరాత్ టీమ్‌ను చిత్తు చేస్తాం
- కొత్తగూడెం జన జాతర సభలో సీఎం రేవంత్



రైతు భరోసా అందిస్తే ముక్కు నేలకు రాస్తావా? అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. పోరాటాల చరిత్ర ఖమ్మం ఎప్పుడూ ముందు ఉంటుందన్నారు. 1969 తెలంగాణ ఉద్యమం ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభం అయిందన్నారు. 2014, 18, 23 మూడు ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించారన్నారు. కేసీఆర్ దుర్మార్గుడని ముందే గుర్తించిన జిల్లా ఖమ్మం అన్నారు. కాంగ్రెస్ లోక్‌సభ అభ్యర్థులు రఘురామి రెడ్డి, బలరాం నాయక్‌కు మద్దతుగా కొత్తగూడెంలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగించారు. నయవంచన, నక్కజిత్తులు, కాలకూట విషం అయిన కేసీఆర్‌ను ముందే పసిగట్టినది ఖమ్మం జిల్లా అన్నారు. ఖమ్మం జిల్లా మిగిలిన జిల్లాలకు ఆదర్శం అన్నారు. ఖమ్మం జిల్లా రాజకీయాల్లో తాను ఎక్కువగా జోక్యం చేసుకోనని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని ప్రతి కార్యకర్త ఒక్క ముఖ్యమంత్రి ఉంటారని, వాళ్లే ప్రచారానికి నాయకత్వం వహిస్తారని అన్నారు. దేశ రాజకీయాలకు ఖమ్మం జిల్లా దిక్సూచిగా ఉంటుందన్నారు.

**ఏ సంకీర్ణంలో కేసీఆర్ చేరుతారు?**

ఖమ్మం స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి నామా గెలిస్తే సంకీర్ణంలో కేంద్ర మంత్రి అవుతారని కేసీఆర్ అంటున్నారని.. కేంద్రంలోని ఏ సంకీర్ణ ప్రభుత్వంలో కేసీఆర్ చేరతారని రేవంత్ ప్రశ్నించారు. కేసీఆర్ బీజేపీలో చేరతారని తాము మొదటి నుంచి చెబుతున్నామన్నారు. కేంద్రంలో బీజేపీ చేసిన అన్ని చట్టాలకూ బీఆర్ఎస్ మద్దతు ఇచ్చింది. కాంగ్రెస్‌ను అడ్డుకునేందుకు బీఆర్ఎస్, బీజేపీ కలిసి కుట్రలు చేస్తున్నాయి. ఢిల్లీలో తెలంగాణను తాకట్టు పెట్టింది కేసీఆర్ అంటూ విమర్శించారు.

కారు ఖార్ఖానాకు పోయిందని, ఇక బయటకు వచ్చే సమస్య లేదని ధ్వజమెత్తారు.

**తెలంగాణ ఏర్పాటును అవమానించిన మోదీ..**

కేసీఆర్.. మీ మెదడు ఏమన్నా దొబ్బిందా అంటూ రేవంత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు అన్యాయం, ద్రోహం చేసింది బీజేపీ అన్నారు. తెలంగాణ ఏర్పాటును మోదీ అవమానించారన్నారు. కేసీఆర్ మందు వేసి మాట్లాడుతున్నాడో ఏమో కానీ.. ఆయన సన్నాసి అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి గట్టి వ్యక్తి కాబట్టి కేసీఆర్ ఎన్ని అప్పులు చేసినా రైతు బంధు, జీతాలు ఇస్తున్నారన్నారు. మే9 న అమర వీరుల సాక్షిగా అప్పులపై చర్చ పెడుదాం రమ్మంటూ కేసీఆర్‌కు రేవంత్ ఆహ్వానం పలికారు.

**గుజరాత్ టీమ్‌కు గుణపాఠం చెబుతాం..**

కేసీఆర్ నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి నామా నాగేశ్వరరావుకు రేవంత్ సూచించారు. ఆ కుటుంబాన్నినమ్మవద్దంటూ హితవు పలికారు. ఇక.. సెమీ ఫైనల్‌లో బీఆర్ఎస్‌ను ఓడించామని. మే 13న జరిగే ఫైనల్స్ లో గుజరాత్ టీమ్‌ను ఓడించాలన్నారు. మీ రక్తాన్ని చెమటగా మార్చి కాంగ్రెస్ ను గెలిపించాలని కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు.. ఆగస్ట్ 15 లోగా రెండు లక్షల రుణ మాఫీ చేసి సిద్దిపేటలో హరీశ్‌రావుకు బుద్ధి చెప్తామన్నారు.

## లోక్‌సభ బరిలో థర్డ్ జెండర్

- దక్షిణ ఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీ
- ఒంటరిగా వచ్చి నామినేషన్ వేసిన రాజన్ సింగ్



తొలి థర్డ్ జెండర్ వ్యక్తి లోక్‌సభ ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేశాడు. 26 ఏళ్ల రాజన్ సింగ్ దక్షిణ ఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీ కోసం శుక్రవారం నామినేషన్ వేశాడు. ధోతీ, టోపీ, ఆభరణాలు ధరించిన అతడు ఒంటరిగా వచ్చి సాకేత్‌లోని దక్షిణ ఢిల్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ పత్రాలు సమర్పించాడు. చేతిలో లక్ష నగదు, 200 గ్రాముల బంగారం, బ్యాంకు ఖాతాలో రూ.10,000 కుపైగా డబ్బు కలిపి సుమారు రూ.15.10 లక్షల చరాస్తులున్నట్లు అఫిడవిట్ లో ప్రకటించాడు. అయితే ఎలాంటి స్థిరాస్తులు లేవని పేర్కొన్నాడు. కాగా, 2010లో బీహార్ నుంచి వలస వచ్చి ఢిల్లీలోని సంగమ్ విహార్ ప్రాంతంలో నివసిస్తున్నట్లు రాజన్ సింగ్ తెలిపాడు. థర్డ్ జెండర్ వ్యక్తులకు ప్రత్యేక సౌకర్యాలు లేకపోవడం, సామాజిక అంగీకారం, హక్కుల కోసం వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలతో పాటు అధికారుల దృష్టిని ఆకర్షించేందుకు లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు చెప్పాడు. సుధీర్ఘ ప్రక్రియ వల్ల థర్డ్ జెండర్‌గా ధృవీకరణ ప్రతాలు పొందేందుకు మూడేళ్లకుపైగా పట్టిందని అన్నాడు. మరోవైపు థర్డ్ జెండర్ వ్యక్తుల కోసం ప్రభుత్వ కార్యాలయాలు, సర్వీస్ ప్రొవైడర్ల వద్ద ప్రత్యేక వాష్‌రూమ్‌లు, క్యూలైన్లు వంటి ప్రాథమిక అవసరాలను ప్రభుత్వం కల్పించాలని రాజన్ సింగ్ కోరాడు. విద్యా, ఉద్యోగాల్లో ఒక శాతం రిజర్వేషన్లు కల్పించడంతోపాటు జాతీయ ట్రాన్స్ జెండర్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశాడు. ఎన్నికల్లో గెలిస్తే థర్డ్ జండర్ వ్యక్తులకు సంబంధించిన ప్రాథమిక అవసరాలు తీరుస్తానని, వారి సమస్యలను పరిష్కరిస్తానన్నాడు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో బిఆర్ఎస్ లోచేరిన బీఎస్పీ నాయకులు





బీఎస్పీ ఎమేల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి రాచమళ్ళ జయసింహ తో పాటు ముఖ్య నాయకులు

మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో

గత ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీచేసిన రాచమళ్ళ జయసింహ, అసెంబ్లీ ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీలో నార్సింగి మార్కెటింగ్ కమిటీ ఛైర్మెన్ దూడల వెంకటేష్ గౌడ్, శంషాబాద్ మున్సిపల్ ఛైర్మెన్ కొలను సుష్మ మహేందర్ రెడ్డి , పారేపల్లి శ్రీనివాస్ గౌడ్, పేదిరిపాటి ప్రవీణ్ కుమార్ గౌడ్, ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా బిఆర్ఎస్ కండువా కప్పుకుని పార్టీలో చేరడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నాయకులకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో బీఎస్పీ నుండి జాయిన్ అయిన వాళ్లలో రాచమళ్ళ జయసింహ తో పాటు ముక్యులు మాజీ బీఎస్పీ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు రాచమళ్ళ రాజ్కుమార్, కార్యదర్శి ఆదిరాల రవికుమార్ , శంషాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు చిన్నగాండు భాస్కర్, కార్యదర్శి ఉటు అశోక్, పెద్దగండు నర్సింగ్ రావు ,ప్రధాన కార్యదర్శి చింతమోని రమేష్, కోశాధికారి రాచమళ్ళ రవీందర్, అంకేంగాళ్ళ సందీప్ , మండల నాయకులు దేశాపాగా రవితేజ ,మహేష్ , తుప్పర సునీల్, రాచమళ్ళ మదన్, యువకులు కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే,మాట్లాడుతూ అరెస్ ప్రవీణ్ కుమార్ తో పాటు అయన వెంట ఉన్న యువ నాయకత్వం పార్టీలోకి రావటం మంచి పరిణామం అందరు కలిసి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిపిలుపునిచ్చారు. కొత్తగా చేరిన బీఎస్పీ టీం అంత తమ తమ గ్రామాలలో పార్టీ శ్రేణులతో కాలిసిపోయి పనిచేసి పార్టీ ప్రచారంలో పాల్గొనాలని దిశా నిర్దేశం చేశారు.

రాచమళ్ళ జయసింహ మాట్లాడుతూ ఈ మధ్యనే డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా తామంతా అయన బాటలోనే బిఆర్ఎస్ పార్టీలో చేరటం అంతేకాకుండా రాజేంద్రనగర్ నుండి నాలుగు సార్లు తిరుగులేని విజయం సాధించి ఎమ్మెల్యే గా గెలిచి ప్రజల మనిషిగా నిలిచిన బహుజన నాయకుడు బిసి ఎమ్మెల్యే అయిన ప్రకాష్ గౌడ్ అన్న,నాయకత్వంలో పని చెయ్యటానికి అవకాశం రావటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అర్ ఎస్ ప్రవీణ్ కుమార్, ఏ వర్గాలకైతే రాజ్యాధికారం రావాలన్నరో అదే వర్గాలనుండి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ఉన్నారు మరి ఇప్పుడు అదే వర్గాలకు చెందిన ముదిరాజు ముద్దు బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ ని చేవెళ్ల ఎంపీ గా గెలిపించుకోవడానికి పార్టీ పెద్దల పిలుపు మేరకు తప్పకుండా కష్టపడి పనిచేస్తామని అన్నారు.

## గ్రామ స్థాయిలో బీజేపీ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి

బీజేపీ జనగామ మండల అధ్యక్షులు లద్దునూరి మహేష్ యాదవ్




మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

గ్రామ స్థాయిలో బీజేపీ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ జనగామ మండల అధ్యక్షులు లద్దునూరి మహేష్ యాదవ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ జనగామ మండల పార్టీ అద్యక్షులు లద్ధునూరి మహేష్ యాదవ్ అధ్యక్షతన జనగామ మండల పరిధిలోని వివిధ గ్రామాల బూత్ స్థాయి అద్యక్షులు,కోఆర్డినేటర్లు,బి.ఎల్.ఎ లు మరియు కార్యకర్తల తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతు గ్రామ స్థాయిలో పార్టీ పరిస్థితిని ఆరా తీసి మరింత బలంగా ముందుకు సాగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్ హాజరై పార్లమెంటు ఎన్నికల్లో అనుసరించవలసిన వ్యూహాల పై వారు మాట్లాడుతు ప్రతి బూత్ యొక్క పరిస్థితి మరియు బూత్ లో వ్యవహరించవల్సిన తీరును వారు క్షుణ్ణంగా దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జనగామ మండల ఉపాధ్యక్షులు బడుగు మార్కండేయులు,నరేష్,మండల ప్రధాన కార్యదర్శిలు నామాల మహేందర్ గౌడ్,మారపాక అనిల్, బండ శ్రీనివాస్,మాజీ మండల అధ్యక్షులు బండారి తిరుపతి యాదవ్,మండల కార్యదర్శిలు తిరుమల్ రెడ్డి,నరేష్,రఘు యాదవ్,సోషల్ మీడియా కన్వినర్ ఉత్కం గణేష్ గౌడ్,వివిధ బూత్ అద్యక్షులు,మండల నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండ నాగరం గ్రామ బిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇజ్జగిరి రాములు గ్రామ శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ



పథకాలు నచ్చి పార్టీలో చేరామని కాంగ్రెస్ పార్టీ తోనే ఈ రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని అన్నారు. జిల్లా నాయకులు ఇజ్జగిరి రాములు మాట్లాడుతూ, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల్ల కిరణ్ కుమార్ రెడ్డి చెయ్యి గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని ఆరు సంక్షేమ పథకాలు ఏకకాలంలో ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల మద్దతు ఎప్పుడు ఉంటుందని, త్వరలో రైతు రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ చేపడుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి ,మండల నాయకులు జంగిలి స్వామి, ఆరేళ్ల భాస్కర్, ఇజ్జగిరి నరేష్, బత్తిని రాజలింగం, కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు, ఇజగిరి బాలమల్లు, సత్తయ్య, రమేష్, బాలరాజు, ఓంకార్, మానేపల్లి బిక్షపతి, కనకయ్య, శ్రీనివాస్, శివరాత్రి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేతన్నకు సాయం చేసిన శివన్న.



మన సాక్షి గొంతుక ప్రతినిధి/బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేటకొన్నే గ్రామానికి చెందిన కుందారపు మురళికి గత కొద్ది రోజుల క్రితం గుండెకు సంబంధించిన ఆపరేషన్ జరిగిన విషయాన్ని తెలుసుకున్న కోడూరు శివకుమార్ గౌడ్ రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి చూసి అతనికి ఆర్థిక సాయం గా 5000 ఐదు రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు కుందారపు గోపాల్ ,శంకరయ్య, రవి, పురుషోత్తం, ధనుంజయ్, వెంకటేశం ,పటం శెట్టి భద్రయ్య, తేలు శ్రీనివాస్, ఏనుగుల రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఎండి జాంగిర్ ని గెలిపించండి.

సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి.

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం .




జనగామ జిల్లా బచ్చన్నపేట భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి కామ్రేడ్ ఎండి జాంగిర్ ని గెలిపించాలని పోచన్నపేట గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మోకు కనకారెడ్డి మాట్లాడుతూ కార్మికుల కోసం కష్టజీవుల కోసం నిరంతరం ప్రజా సమస్యల పై ఉద్యమహాలే ఊపిరిగా ఉండే ఎండి జాంగిర్ ని గెలిపించాలని కోరారు కోరారు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధానంగా బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ అభ్యర్థులకు భువనగిరి నియోజకవర్గ ప్రజా సమస్యలపై ఎటువంటిఅవగాహన ఉన్న వ్యక్తులు కాదని అన్నారు ప్రజల కోసం పోరాడే ఎండి జాంగిర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు మీద పెద్ద ఎత్తున ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి, శాఖ కార్యదర్శి మహంకాళి, జనార్ధన్, నాయకులు ఎల్లయ్య ,కిష్టయ్య, సిద్ధులు, మల్లయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## భగవంతుని కృప ఉంటే ఏదైనా సాధించవచ్చు

భక్తితో 30వ సారి అగ్ని గుండం దాటిన రామకోటి రామరాజు



గజ్వేల్,మే,04,మనసాక్షి గొంతుక

సిద్ధిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీ సీతారామ ఉమామహేశ్వరుల బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం నాడు అగ్ని గుండాలు దాటుట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు 30వ సారి అగ్ని గుండాలు దాటుట కార్యక్రమాన్ని స్వామి వారి కృప కటాక్షలతో పూర్తి చేసున్నానని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గజ్వేల్ తో పాటు ఇతర గ్రామాల్లో,జిల్లాలో కూడా అగ్ని గుండాలు దాటానన్నాడు. శివుని జటాజూటం నుండి ఉద్భవించిన వాడే ఈ వీరభద్రుడన్నాడు. ఎ ఆపదలు దరి చేరకుండా ఉండాలని, అగ్ని గుండాలు ఓం నమశ్శివాయ పంచక్షరీ మంత్రాన్ని జపిస్తూ దాటుతారన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎంపీపీ పాండు గౌడ్

గజ్వేల్,మర్కుక్,మే,04,మనసాక్షి గొంతుక

సిద్ధిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో కోనమైన ఎల్లయ్య అనారోగ్యంతో మరణించగా విషయాన్ని తెలుసుకున్న ఎంపీపీ పాండు గౌడ్ శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చెక్కలి రాములు, పోచగౌడ్,సుధాకర్,కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్

గజ్వేల్,మర్కుక్,మే,04,మనసాక్షి గొంతుక



సిద్ధిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో కోనమైన ఎల్లయ్య అకాల మరణం చెందిన విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ బీసీ సెల్ మండల అద్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి తక్షణ సహాయంగా 4000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు నర్సింలు,కృష్ణ,ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బొట్టు సుధాకర్.



మన సాక్షి గొంతుకప్రతినిధి/బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎస్ఎంసి చైర్మన్ బొట్టు సుధాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు, జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం బొట్టు సుధాకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని, పార్లమెంట్ ఎలక్షన్ లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల్లకిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, నక్కవానిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు ఐలయ్య, కొయ్యడ శీను, అమృతారెడ్డి, మాజీ సర్పంచ్ మాసాపేట రవీందర్ రెడ్డి, చింతల కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## చామల కిరణన్న గెలుపు ఖాయం

### గడప గడపకు కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రచారం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:




మండలంలోని శామీర్ పేట గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేస్తూ ప్రజలకు 6 గ్యారెంటీ ల గురించి తెలియపరుస్తూ,అలాగే ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన జాతీయ ఉపాధి పథకం గురించి వివరించి మరియు రానున్న ఎన్నికల్లో భారీ ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడగొండ కృష్ణారెడ్డి,మండల కార్యదర్శి తాండ్ర రాములు,మండల జాయింట్ సెక్రటరీ జినుకల రాజు, గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిలు కడకంచి వీరమల్లు, జిట్ట బాల కుమార్,కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ బత్తుల లక్ష్మీనారాయణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోట సిద్ధులు,ఎర్రబెల్లి ఆనందం,కాంసని భాస్కర్ రెడ్డి,వెంకటరమణ,వెంకట్ ,మహిళా అధ్యక్షురాలు తాండ్ర కౌసల్య,చాట్లా రవీందర్,యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కాల్వ నాగరాజ్,లక్ష్మీప్రసాద్ ,పృథ్వీరాజ్ ,కరుణాకర్, దండు ఉమేష్,గొడుగు రవి,రాజు,ఉదయ్,రాజు,శ్రీను, శ్రీకాంత్, మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## బైక్ ర్యాలీలో పాల్గొన్న క్యాసారం కాంగ్రెస్ నాయకులు

గజ్వేల్,మర్కుక్,మే,04,మనసాక్షి గొంతుక

ప్రజ్ఞాపూర్ లో మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం ముదిరాజ్ కు మద్దతుగా శనివారం ప్రజ్ఞాపూర్ లో హరిత రెస్టారెంట్ నుండి గజ్వేల్ కు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి నిర్వహిస్తున్న బైక్ ర్యాలీకు మద్దతుగా మేము సైతం అంటూ క్యాసారం గ్రామానికి చెందిన వంటేరు కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలిన క్యాసారం కాంగ్రెస్ నాయకులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీసీ ముదిరాజ్ ముద్దుబిడ్డ అయినా నీలం మధుకి మద్దతుగా నేడు నిర్వహిస్తున్న బైక్ ర్యాలీకి ప్రజ్ఞాపూర్ నుంచి గజ్వేల్ వరకు సుమారు 200 బైక్ లతో వచ్చి పూర్తి మద్దతు తెలుపుతున్నామని అన్నారు. రానున్న ఎన్నికల్లో నీలం మధు ను గెలిపించుకుంటామని దీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అభిషేక్ రెడ్డి, మల్లా రెడ్డి,ఎం డి.బాబా, సుదర్శన్ మహేష్,శ్రీయల్, పి. ప్రభాకర్,కప్ప యాదగిరి, వి.పర్శయ్య,తదితరులు పాలొగొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు





మన సాక్షి గొంతుక ప్రతినిధి/ సి రందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

మారుపాకల అరుణ సురేష్ గౌడ్ మరియు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ హన్మంతు వెంకటేష్ గౌడ్ పాటు పలు గ్రామ సర్పంచ్లు, బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో బి ఆర్ ఎస్ పార్టీని రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ .అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామంలోని ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి న్యాయం జరిగిందని, గత పదేళ్ళలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందలేదని దేవరకొండ ప్రజలు ఎంత నిర్లక్ష్యానికి గురయ్యారో నాకు తెలుసు అన్నారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి అధికారం అందించారు. ఆ హామీలన్నీ నెరవేర్చి ప్రజల మన్ననలు పొందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే చర్యలను ప్రారంభించింది.10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేద ప్రజలకు ఒరగబెట్టింది శూన్యం అని గమనించి గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రాజీనామాలు చేసి పెద్ద సంఖ్యలో తరలివచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే మాట తప్పే పార్టీ కాదు.ప్రతి ఇళ్లు లేని నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే బాధ్యత నాది.ఈ ఎన్నికల్లో రఘువీర్ రెడ్డి గారిని దేవరకొండ నియోజక వర్గం నుంచి భారీ మెజారిటీ ఇవ్వాలని కార్యకర్తలను కోరారు.ఆగస్టు 15 నాటికి 2 లక్షల రుణమాఫీ హామీని అమలు చేయడానికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపుకై ప్రచారం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/లింఘాల గణపురం:



మండలంలోని మాణిక్యపురం గ్రామంలో బీజేపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపుకై ప్రచారం నిర్వహించారు.శనివారం గ్రామంలోని ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మూడోసారి అధికారంలోకి రాబోతుందని నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానిగా చూడాలని యావత్ భారతావని కోరుకుంటుందని బీజేపీ నాయకులు ఉపాధి హామీ కూలీలకు వివరించారు.అదేవిధంగా వరంగల్ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా బిజేపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చౌదరపల్లి సతీష్ మాట్లాడుతూ బీసీలకు 27 మంది ని కేంద్రమంత్రి వర్గంలో తీసుకున్న ఘనత నరేంద్ర మోడీదని,బీసీల అభివృద్ధి కోసం 18 రకాల కుల వృత్తుల వారికి పీఎం విశ్వకర్మ యోజన ద్వారా రుణాలు అందించి బీసీల అభివృద్ధికి మోడీ కృషి చేస్తున్నారని,కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో పేదలందరికీ ఉచిత రేషన్,కరోనా టీకాలు,ఉజ్వల గ్యాస్,పిఎం కిసాన్ సమ్మన్ నిధి,రైతుల ఎరువులపై సబ్సిడీపై అందించడం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తూ మరోవైపు దేశంలో వందే భారత్ ట్రైన్లు మరియు అనేక జాతీయ రహదారులు,వైద్య సదుపాయాలు విద్యా సదుపాయాలు కల్పిస్తూ దేశంలో ఎంతో కాలంగా ఉన్నటువంటి సమస్యలు కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు,అయోధ్య రామ మందిరం నిర్మాణం,చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లు,అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు వంటి ఎన్నో గొప్ప నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు.భారతదేశం పురోగతికి మరొకసారి మోడీకి అవకాశం ఇచ్చినట్లయితే దేశం ప్రపంచంలో 3వ ఆర్థిక శక్తిగా నిలబడుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు బిజెపి పార్టీకి ఓటు వేసి గెలిపించాలని నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రి కావాలంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కి 400 సీట్లు ధ్యేయంగా ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో 204 బూత్ అధ్యక్షులు బండ ఆంజనేయులు,స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ బీజేవైఎం కన్వీనర్ దూసరి విజయ్ కుమార్ గౌడ్,బీజేవైఎం నాయకులు మరి కుక్కల ప్రశాంత్,రాగం బాలు,రాగం మహేష్,బండ రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్యామ గెలుపు కోసం ఇంటింట ప్రచారం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారంగా శనివారం జనగామ పట్టణం 30 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జనగామ పట్టణ నాయకులు దళిత రత్న తిప్పారపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు గడిచినా కూడా ఇంతవరకు ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్క గ్యారెంటీ కూడా అమలు కాలేదని రైతుబంధు రాక కరెంటు లేక నీళ్ల లేక పంటలు ఎండిపోయి ప్రజలు ఎంతో నష్టపోతున్నారు.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలందరూ కూడా కారు గుర్తుకు ఓటేసి క్యామ మల్లేష్ ని గెలిపించాలని కోరడం జరిగిందన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు పులి భరత్,కార్యదర్శి గడిపే రాజకుమార్,మహిళా అధ్యక్షురాలు మాదారపు మరియా,వార్డు యువజన నాయకులు నర్రా నవీన్, బోట్ల సాయి,మనీ,మెంటా నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



## నీలం మధు గెలుపు కోసం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పనిచేయాలి




గజ్వేల్,మర్కుక్,మే,04,మనసాక్షి గొంతుక

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలుపుకోసం పాములపర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తమ వంతు కృషిగా గెలుపే లక్ష్యంగా పనిచేయాలి అని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్ తెలియజేశారు.శనివారం ఎన్నికల ప్రచారం లో భాగంగా ఉపాధిహామి కులీలా దగ్గర కు వెళ్లి చేతి గుర్తుకు ఓటు వేసి నీలం మధు గెలుపుకోసం మీ వంతు సహాయం చేయాలి అని కోరడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తప్పకుండా ఎన్నికల తరువాత నెరవేస్తాం అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్,గ్రామ అధ్యక్షుడు క్రాంతి కుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్,ఉపసర్పంచ్ పద్మ నర్సింలు,నాగరాజు,లక్ష్మణ్, మంగి కిషన్,కొండల్ రెడ్డి, మల్లేష్,మహేష్,స్వామి తదితరులు పాల్గొన్నారు.



## కాశిరెడ్డిపల్లి గ్రామంలో బిజెపి ఇంటింటి ప్రచారం

**గజ్వేల్,మర్కుక్,మే,04,మనసాక్షి గొంతుక**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం కాశిరెడ్డిపల్లి గ్రామంలో ఉపాధి హామీ కార్మికుల వద్ద బిజెపి నాయకులు ప్రచారం నిర్వహిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి రఘునందన్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలి. అని కోరారు.ఈ ప్రచారంలో బూత్ అధ్యక్షులు అప్పాల శ్రీనివాస్,డి.మహేష్,రాజ శేఖర్,వెంకటేష్,రాకేష్,కార్తీక్, అప్పాల మల్లేష్ మరియు సీనియర్ నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమాన్ స్వాములకు అరటిపండ్లు పంపిణీ.



**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండ నాగరం గ్రామంలో హనుమాన్ దేవాలయం నందు, హనుమాన్ మాల ధరించిన స్వాములకు, గ్రామంలో ఓం సాయి హాస్పిటల్ డాక్టర్, భాస్కర్, అరటి పండ్లు పంపిణీ చేశారు, అనంతరం వారు మాట్లాడుతూ, హనుమాన్ మాల భక్తిశ్రద్ధలతో నిర్వహించి భగవంతుని ఆశీస్సులు పొందాలని వారి కుటుంబాలను హనుమాన్ ఎప్పుడు కాపాడాలని అన్నారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూశనివారం జనగామ పట్టణం 24వ వార్డులో రెండో రోజు ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ మెంబర్ చెంచారపు శ్రీనివాసరెడ్డి,జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాయ మల్లేష్ హాజరయ్యారు.భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను గడపగడపకు చేరే విధంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం గెలుపు కొరకై పట్టణంలోని 24 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నోముల సోమయ్య ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు కూకట్ల సుజాత,నీల స్వరూప,బండ సత్తమ్మ,సుగుణమ్మ,నోముల రాజేష్,శివ,కూకట్ల హరీష్,జి.రాకేష్,కే.శివకుమార్,టి విగ్నేష్,రామిండ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటు వేయండి



**- యాదాద్రి లో లక్ష్మి నర్సన్న.**

**- భువనగిరిలో బూర నర్సన్న ఉంటేనే భువనగిరి పార్లమెంటు అభివృద్ధి.**

**- బేజాడి బీరప్ప,సిఏ,జిల్లా ఉపాధ్యక్షులు మరియు (డోర్నకల్ నియోజక వర్గ ఇంచార్జి)**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

బచ్చన్నపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బూతు స్థాయి మరియు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప (సి ఏ) హాజరై అనంతరం మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను నెరవర్చక పోవడం ప్రజల ను మోసం చేస్తుందిఅన్నారు,దొంగ హామీలిచ్చి అధికారంలోకి వచ్చింది అని అన్నారు.రైతులకు డిసెంబర్ 9న 2 లక్షలు రుణమాఫీ, మరియు రైతుబంధు 15 వేల రూపాయలు, కౌలు రైతులకు రైతుబంధు, ఆసరా పింఛన్లు 4000 రూపాయలు, 18 సంవత్సరాల నుండి మహిళలకు 2500, కల్యాణ లక్ష్మి కింద లక్ష రూపాయలు అద్ద తులం బంగారం, ఇందిరమ్మ ఇండ్లకు ఐదు లక్షలు, ఇచ్చినటువంటి హామీలు ఏ ఒక్కటీ కూడా అమలు చేయకుండా మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఏ విధంగా మోసపోయారో ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం లో కూడా మోసపోతున్నారని ప్రతి గ్రామ గ్రామాన ప్రజలకు వివరించాలని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని చేస్తున్నటువంటి అబద్దాలను మానుకోవాలని అన్నారు. అసలు భారత రాజ్యాంగ పితామహుడు అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని 1952 ఎన్నికలలో ఓడగొట్టింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. ఆ రోజులలోనే కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చకనే అంబేద్కర్ తన మంత్రి పదవికి. కూడా రాజీనామా చేశారని గుర్తు చేశారు. 21 జూన్ 1975లో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జాతీయ అత్యవసర పరిస్థితిని విధించి ప్రజాస్వామ్యాన్ని అంతం చేయాలని చూసిందని అన్నారు. చరిత్ర తొలగిస్తే తొలగిపోదు అని గుర్తుంచుకోవాలని దేశంలో అజ్ఞ వర్ణాలలోని పేదలకు కూడా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత నా నరేంద్రుడిది, 102 రాజ్యాంగ సవరణ ద్వారా బీసీల కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసిన ఘనత దేశ ప్రధాని నరేంద్ర మోడీది. అని కొనియాడారు...

అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల నుండి ప్రజల దృష్టిని మల్చడానికి తప్పుడు వాగ్దానాలు చేస్తున్నారని అన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పిభువనగిరి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి డాక్టర్,బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తు మీద అమూల్యమైన ఓటు వేసే విధంగా ప్రజల దగ్గరికి వెళ్లాలని సూచించారు. దేశంలో మూడవసారి కూడా ప్రధానిగా నరేంద్రుడి ని చూడాలని అన్నారు .ఈ కార్యక్రమంలో జనగామ అసెంబ్లీ ఇంచార్జ్ హరి గౌడ్, జనగామ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, జిల్లా నాయకులు సద్ది సోమిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు మండల ఉపాధ్యక్షులు, మరియు వివిధ మోర్చాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, సోషల్ మీడియా వాలంటీర్స్, మండలంలో ఉన్నటువంటి గ్రామాల బూత్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు.. మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశంలో సుస్థిర పాలన బీజేపీ కే సాధ్యం

**- బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త ఒక సైనికుడి వలె పని చేయాలి**

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి /నర్మెట్ట:**

జనగాం నియోజకవర్గ పరిధిలోని నర్మెట్ట మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రాజు నాయక్ ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి వివరించాలని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్టికల్ 370 రద్దు చేయడం,త్రిపుల్ తలాఖ్,చంద్రయాన్-2,ఆదిత్య యల్ 1,మంగళ యాన్,గగన్ యాన్,లాంటి అంతరిక్ష అద్భుతాలను,నారి శక్తి మనులకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని చరిత్ర సృష్టించారు.అదేవిధంగా ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉండడం కూడా జరిగింది అని అన్నారు.భారత్ శక్తి చాటేల %+%20 సమావేశాలను నిర్వహించడం గొప్ప చారిత్రాత్మకమైనదని ఉజ్వల యోజన పథకం ద్వారా గ్యాస్ కలెక్షన్ ఉచితంగా ఇవ్వడం ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా కార్పొరేట్ హాస్పిటల్లో ఉచితంగా వైద్య అందించడం,పిఎం కిసాన్, సమ్మన్ నిధి ద్వారా సంవత్సరానికి 6000 రూపాయలు రైతులకు అందజేయడం స్వచ్ఛభారత్ ద్వారా మరుగుదొడ్లు విశ్వకర్మ,గరీబ్ కళ్యాణ్ యోజనలతో బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆసరా కావడం జరిగిందని,ఇలా అనేక విజయాలను సాధించడం జరిగిందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆధ్వర్యంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి,బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఇలా అనేక పథకాల గురించి ప్రజలకు వివరించాలని అన్నారు.పార్లమెంట్ ఎలక్షన్లలో బిజెపి పార్టీ 400కు పైగా ఎంపీ సీట్లు కైవసం చేసుకుంటామని అన్నారు.ముచ్చటగా మూడవసారి ప్రధానిగా నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ ఏర్పాటు చేస్తామని అన్నారు.భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నరసయ్య గౌడ్ గెలుపు నరేంద్ర మోడీ కి కానుకగా ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుక్క అనిల్ కుమార్,కిసాన్ జిల్లా కార్యదర్శి బైరవని ఆంజనేయులు,జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు,బిజెపి మండల ఉపాధ్యక్షులు కొన్నే రాజు,చెవుల రాజు,జహంగీర్,మండల కార్యదర్శి నరేష్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జంగిటి నాగేశ్వర్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గోపాల చారి,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు ముదికొండ ప్రభాకర్,నారాయణరెడ్డి,దేవేందర్,కిరణ్,రాజు,మోహన్,గాల్ రెడ్డి,నాగేష్ లాలు, మహేష్,రాజు,కృష్ణమూర్తి,శ్రీనివాస్,నరసింహ,శంకరయ్య, సుధాకర్,సైదులు,శివ మరియు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్


## గ్రామస్థాయిలో పుంజుకుంటున్న కాంగ్రెస్

**కొన్నె గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు**

**కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న మాజీ ఎంపిటిసి అంబాలా ఆగయ్య**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం**

బచ్చన్నపేట మండలం లో పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు పుంజుకుంటుంది. బచ్చన్నపేట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ ,కొన్నె మాజీ సర్పంచ్ వేముల వెంకట్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు గుత్తి సిద్దిరాములు ఆధ్వర్యంలో కూరాం భాస్కర్, మాజీ ఎంపిటిసి అంబాలా ఆగయ్య, జవ్వాజి నర్సింహులు, చెవుల కుమారస్వామి, ఉప్పరి రఘుపతి, గుండోజు సత్యనారాయణ, గుత్తి సంపత్ పాశికంటి,జనార్దన్, గునిగంటి నర్సింహులు, గొట్టె రవి, తమ్మలి బాలస్వామి, చల్ల కమలాకర్, పిట్టల కనకయ్య లతో పాటు 30 మంది కి జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మురి ప్రతాపరెడ్డి , కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి కాంగ్రెస్ కండువా కప్పారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలిపే లక్ష్యంగా పనిచేస్తామని, మండలం నుండి భారీ మెజార్టీ తో గెలుపుకు కృషి చేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడలే కష్టపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ చెవిటి ఆనందం, సీనియర్ నాయకులు ఇస్త్రారీ, నర్సింహా చారి,శ్రీనివాస్రెడ్డి ,పిట్టల బాలరాజు, సంతోష్ రెడ్డి సందీప్, ఉప్పరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# వైష్ణవి హై స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

## ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

అనుమతులు లేని పాఠశాల పేరు చెప్పి ప్రజలని,విద్యార్థులను,అధికారులని మోసం చేస్తున్న వైష్ణవి హై స్కూల్ యాజమాన్యం,పాఠశాల టీచర్స్ పైన తగిన చర్యలు తీసుకోవాలని ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ అన్నారు.జనగామలో టౌన్ అధ్యక్షులు కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారు పాల్గొని మాట్లాడుతూ జనగామ లోని వైష్ణవి హై స్కూల్ కు ఎటువంటి అనుమతులు లేవని,ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బిల్డింగ్ షిఫ్టింగ్ పర్మిషన్ మరియు ముఖ్యంగా ఫైర్ సేఫ్టీ లేకుండా శ్రీ చైతన్య అనే కార్పొరేట్ విద్యాసంస్థ పేరుతో ప్రజలను మోసం చేస్తుందన్నారు.ఈ విషయంలో దేవసేన కు కంప్లైంట్ ఇవ్వగా,యాక్షన్ కాల్ తో ఇక్కడ అధికారులు ఆర్.జె.డి ఆదేశాల మేరకు వైష్ణవి పాఠశాలని మే -2023 లో సీజ్ చేయడం జరిగిందన్నారు.ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ ఫోర్జరీ చేసి అందరినీ మోసం చేసే ప్రయత్నం చేస్తే అవికూడా తప్పు అని నిర్ధారణ అవగా జనగామ పోలీస్ స్టేషన్లో ఎఫ్.ఐ.ఆర్ కూడా నమోదు అవ్వడం జరిగిందన్నారు.మరోసారి శ్రీ చైతన్య పేరు వాడకూడదు అని డి.ఇ.ఒ పలుమార్లు హెచ్చరించిన ఇంకా అదే పద్ధతిలో నడుస్తూ మళ్ళీ ప్రజలని,విద్యార్థుల తల్లితండ్రులను మోసం చేస్తున్నారన్నారు.కావున ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారు చెప్పే మోసపూరితమైన మాటలు శ్రీ చైతన్య స్కూల్ ఉంది అని చెబుతూ మోసం చేస్తు అడ్మిషన్స్ తీసుకునే ప్రయత్నం చేస్తూ మన దగ్గర లేని పాఠశాల పేరు మీద ఫీజులు తీసుకుంటూ పెద్ద మోసానికి తెర లేపుతున్నారని,కాబట్టి ప్రజలెవ్వరు



వారు చెప్పిన మాటలు నమ్మి మోసపోయి ఆ పాఠశాలలో అడ్మిషన్ తీసుకోవద్దని కోరుకోవడంతో పాటు అందులోనున్న విద్యార్థులు కూడా ప్రభుత్వం అనుమతులు ఉన్న పాఠశాలలో అడ్మిషన్ తీసుకోవాల్సిందిగా కోరుకుంటున్నాం అన్నారు.ఇదే విషయం డి.ఇ.ఒ కి తెలుపగా శ్రీ చైతన్యకి ఎటువంటి ఎటువంటి అనుమతులు లేవు,అందులో అడ్మిషన్స్ తీసుకోవద్దని వారి పైన తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు.ప్రతి గ్రామంలో ఉన్న ఎన్.ఎస్.యూ.ఐ నాయకులకి మరియు సామాజిక బాధ్యత ఉన్న ప్రతి ఒక్కరూ వైష్ణవి హై స్కూల్ పేరు మిద ఉన్న పాంప్లెంట్స్ పంచుతూ శ్రీ చైతన్య పేరు చెప్పి తిరిగే వారిని అడ్డుకొని ప్రశ్నించి అధికారులకి సమాచారం అందించాల్సింగా కోరుకుంటున్నాం అన్నారు..ఈ కార్యక్రమంలో లింగాలఘనపూర్ మండల అధ్యక్షులు ధీరజ్ గౌడ్,టౌన్ కమిటీ మెంబెర్స్ మల్లిఖార్జున్,అభిషేక్,జనగామ మండల ఉపాధ్యక్షులు ప్రేమ్ పాల్గొన్నారు.

# నవ్వే " పువ్వు" కావాలి

( మే 5 ఆదివారం ప్రపంచ నవ్వుల దినోత్సవం సందర్భంగా)



నవ్వితే వచ్చేది అందం...
నవ్విస్తే కనపడేది ఆనందం
నవ్వే పువ్వు నీవైతే అదే బంధం
నవ్వుతూ
నవ్విస్తే అదే అనుభందం
నవ్వులు పూయిస్తే పరమానందం

నవ్వుల నజరానే ప్రేమానుబంధం
నవ్వుల చూపులే
అభిమానం ఆప్యాయత
అనురాగాలకు నెలవు

నవ్వు నవ జీవన బృందావనం
నవ్వుతో సంతోష సంబరాల విందు
ఆహ్లాధానికి ఆలంభణ
ఉరుకుల పరుగుల జీవితంలో హాయి
నిచ్చేది నవ్వు

నవ్వుతో ఉత్సాహం ఉల్లాసాలకు
మేలుకొలుపు
నవ్వుతో సహజీవనం
సహనానికి ఉద్దీపనం
నవ్వుతో నడక
సౌభ్రాతృత్వజి
సౌభాగ్య సౌందర్య
సంపదలకు తరగని నిధి
నవ్వు

మమత మానవీయతకు పెన్నిధి
నవ్వు
సామాజిక సమరసతకు సన్నిధి

మనసార నవ్వు
మనోశాంతికి చోటివ్వు
ఐదు నిమిషాల నవ్వు
ఆయురారోగ్యాలకు నెలవు
నవ్వక పోతే బిపి
నవ్వితే హ్యాపీ
నవ్వితే రాలు నవ రతనాలు
నవ్విస్తే రావు ఏ కలహాలు
నవ్వితే దొరికేది ప్రశాంతత
నవ్వక పోతే అశాంతి ఆందోళన
నవ్విస్తే దొరికేది స్నేహం
నవ్వుల్లో బ్రతకాలి నిండుగ
నవ్విస్తూ ఎదగాలి మెండుగ

నవ్వుతూ నడవాలి ముందుకు
నవ్వుకుంటూ నీలో
నీవే మెల్లగా
నవ్వించు నలుగురు
నిను మెచ్చగ
నవ్వించు నలుగురి ఆరోగ్యాన్ని
పెంచగ
నవ్వుల పండుగ అందరి ఎదల
నిండగా
నవ్వు ఆత్మస్థైర్యానికి ఆలంభణైతె
ఆందోళన ఆత్మన్యూనత అంతమై

అభివృధి పురోభివృద్ధి వికసిస్తది నవ్వు
వేదికగ నవలోకాన్ని నిర్మించు
నవ్వు జీవన శైలిలో అంతర్భాగమైతె
ఆత్మీయత అనురాగం అభిమానాలకు
నీవు చిరునామ కావాలి
ప్రేమతో నవ్వు
నలుగురిలో నువ్వు

నవ్వుల పూతోటలో
నడయాడే నవ యవ్వన
సుమధుర పరిమళాల పంట కావాలి
నీవు
నవ్వక పోవడం రోగం
నవ్వితే యోగం
నవ్వుదాం నవ్విద్దాం
ఖర్చులేని నవ్వుతో కల్మశాలను
కడిగేద్దాం
కలహాలు లేని లోకాన్ని
నిర్మిద్దాం.......

నేదునూరి కనకయ్య
(అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం,సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక)
ఫోన్: 9440245771

# కిష్టంపేట లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రచారం



మన సాక్షి గొంతుక మే 04(చెన్నూర్)

పార్లమెంట్ ఎన్నికల్లో భాగగా చెన్నూర్ నియోజకవర్గం లోని కిష్టంపేట గ్రామం లో పెద్దపెల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కిష్టంపేట లో ఇంటింటికి యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం చెయ్యడం జరిగింది.ప్రచారం లో పాల్గొన్న వారు. చెన్నూర్ నియోజకవర్గ యూత్ వైస్ ప్రసిడెంట్ బుర్ర క్రిష్ణ,చెన్నూర్ మండల యూత్ అధ్యక్షుడు జాడి రాజేందర్, ఎన్ ఎస్ యు ఐ సంజయ్, ముంజం బొందయ్య, స్వామి దాస్, కట్ల మహేష్, రోహన్ రెడ్డి,అజయ్, సుశాంత్, వెంకటేష్, శ్రవణ్ మరియు తదితరులు పాలుగోన్నారు.

# తిరిగి సొంత గూటికి చేరిన బీజేపీ కార్యకర్తలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

బీజేపీ జనగామ మండల అధ్యక్షులు లద్నూరి మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో మండలంలోని పెద్ద తండా(వై) గ్రామానికి చెందిన యువకులు సొంత గూటికి (బీజేపీలో) చేరుకోవడం జరిగింది.నరేంద్ర మోడీ సుస్థిర పాలన, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి మూడో సారి నరేంద్ర మోడీని ప్రధానిని చేద్దామని,భువనగిరి నుండి బూర నర్సయ్య గౌడ్ ను ఎంపీ గా గెల్పిద్దామని పిలుపునిచ్చారు.అదే విదంగా పార్టీ కార్యకర్తలకు జిల్లా నాయకత్వం అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగిందన్నారు.

# ప్రమాదకరంగా మారిన రోడ్లు...

ఘట్కేసర్ 4 మే (మన సాక్షి గొంతుక)

ఘట్కేసర్ మండలం, ఎదులాబాదు గ్రామ పంచాయతీ పరిధిలోని, ఎదులాబాద్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు, కొర్రెముల, ఘణపురం మరియు అన్నోజిగూడ వెళ్లే రహదారిలో, చెట్లు రోడ్డుకు అడ్డంగా గత కొన్ని రోజులుగా పడి ఉండడంతో పాదచారులు, వాహనదారులు ముఖ్యంగా పొలం సాగు రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఎదులాబాద్ గ్రామపంచాయతీ అధికారులకు ప్రజలు, రైతులు విన్నవించుకున్న, ఫలితం లేకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు, దానిపై దృష్టి సారించకుండా, నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. దీనిపై పైఅధికారులు స్పందించి, గ్రామపంచాయతీ అధికారులపై కఠిన చర్యలు చేపట్టి, రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా ఉన్న చెట్లను తొలగించాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.



# చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

## బొబ్బిలి మనోజ్ ముదిరాజ్
## శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు





మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి 97 కులాల బీసీ ముద్దుబిడ్డ చేవెళ్లే పార్లమెంట్ బీ ఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం,. సందర్భంగా మాట్లాడుతూ మనోజ్ కుమార్ మాట్లాడుతూ.కాసాని జ్ఞానేశ్వర్ గెలిపించుకెంటే అనకు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ అండగా నిలవాలన్నారు. అన్నారు. పాల్గొనవారు నాయకులు, కుందేలు సుద్దులు ముదిరాజ్, చెక్కల రఘునందన్ ముదిరాజ్ ,కొండ్రమోని శ్రీశైలం ముదిరాజ్ ,బొబ్బిలి దీపక్ ముదిరాజ్, నూకం మురళి ముదిరాజ్, మాలి రాము ముదిరాజ్, పంతులు శశికాంత్ ముదిరాజ్ ,బైరమణి శ్యామ్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు

# చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలిపే లక్ష్యంగా...!



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం , పోచన్నపేట గ్రామంలో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు లక్ష్యంగా జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకిరెడ్డి శ్రీధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో గురించి తెలియజేస్తూ దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, అనేక సంక్షేమ పథకాలు అమలు అయితాయని మన ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఏ ఇంటికి వెళ్లిన ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తామని అంటున్నారని ప్రజల నుండి భారీ స్పందన వస్తుందని వారు తెలియజేశారు.

# మందమర్రి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**మన సాక్షి గొంతుక మే 04(చెన్నూర్)**

చెన్నూర్ నియోజకవర్గంలోని మందమర్రి యాపల్ ప్రాంతానికి చెందిన నేతకాని జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు గోలేటి లక్ష్మి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ పిండి ఐలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 6 గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీ నుండి రాజీనామా చేసి చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు తెలియజేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు బండ రమేష్ యాదవ సంఘం మల్లేష్ కనకయ్య పోశం విజయ మమత శంకరమ్మ కృష్ణ కనకమ్మ దుర్గమ కళ్యాణ్ శివ మల్లేష్ వీరితో పాటు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోత్కు సుదర్శన్ సాల్వాజి ప్రభాకర్ రావు బత్తుల రమేష్ రాచర్ల రవికుమార్ నెరువట్ల శ్రీనివాస్ గడ్డం రజిని జిల్లా రాజు ఉదయ్ నల్ల సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

**బి ర్ స్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహులు%**



**మన సాక్షి గొంతుక/కూకట్పల్ల /ప్రతినిధి విఠల్..**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి 97 కులాల బీసీ ముద్దుబిడ్డ చేవెళ్లే పార్లమెంట్ బీర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం,చేవెళ్ల పార్లమెంట్ బి ర్ స్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గారికి మద్దతుగా కూకట్పల్లి డివిజన్ లో ప్రచారం.శేరిలింగంపల్లి నియోజకవర్గం బి ర్ స్ పార్టీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ సూచన మేరకు పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మద్దతుగా కూకట్పల్లి డివిజన్ హనుమాన్ నగర్ కాలనీలో ఇంట్టింటి ప్రచారం చేయడం జరిగింది, ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ సీనియర్ నాయకులు నరసింహులు కాసిం యాదవ్ ఎర్రన్న పరమేష్ గౌడ్ రమేష్ నాయకులు, సోమయ్య, శ్రీను, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నరు. ...

# మెదక్ ఎంపీ గా నీలం మధు గెలుపు ఖాయం - హనుమండ్ల నాగరాజు

**గజ్వేల్,మే,04,మనసాక్షి గొంతుక**



రాబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు అఖండ విజయం ఖాయం అని యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు హనుమండ్ల నాగరాజు నేత అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు హనుమండ్ల నాగరాజు నేత మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీసీ సామాజిక వర్గానికి చెందిన యువ నాయకుడు మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు గెలుపు ఖాయం అని అన్నారు.బీజేపీ మరియు బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో చేపట్టబోయే కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం అని అన్నారు.బీసీ సామాజిక వర్గానికి చెందిన నీలం మధు గెలుపు కోసం బీసీలు అంతా ఏకం కావాలి అని పిలుపునిచ్చారు.

# ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి





**కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం**
**బుక్క వేణుగోపాల్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**

**మన సాక్షి గొంతుక/తెలంగాణ బ్యూరో**

రాజేంద్ర నగర్ నియోజకవర్గం లో ని శంషాబాద్ మండలం నరు?డ గ్రామం లో బి జె పి సీనియర్ కార్యకర్త రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ అద్వర్యం లో ఇంటి ఇంటి ప్రచారం.దేశంలో కుల, మతాలు, ప్రాంతీయ బేధాలకు అతీతంగా ప్రజలంతా నరేంద్ర మోదీకీ, భారతీయ జనతా పార్టీకి మద్దతు పలుకుతున్నారని అన్నారు.కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాక గురించి తెలుసుకున్న గ్రామస్తులు, యువకులు, మహిళలు పెద్దసంఖ్యలో అక్కడికి చేరుకొని ఆయనను కలిశారు. సార్వత్రిక ఎన్నికల్లో తామంతా కొండా విశ్వేశ్వర్ రెడ్డికే ఓటేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మరోసారి నరేంద్రమోదీని ప్రధానమంత్రిని చేయడానికి యావత్ దేశం మొత్తం సిద్ధమైందని అన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలతో చేవెళ్ల ప్రాంత ప్రజలకు నరేంద్రమోదీ చేరువయ్యారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్, ఫసల్ బీమా, ప్రధానమంత్రి ఆవాస్ యోజన వంటి పథకాలు అమలు చేయకపోవడం వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ఇక భారతీయ జనతా పార్టీ విజయం సాధించాలనే సంకల్పంలో గ్రామా గ్రామాలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను వీడుతున్నారని అన్నారు...

# కాంగ్రెస్ గారంటీలు-మా గెలుపుకు పునాదులు

**- కేశంపేట మండల కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ జడ్పిటిసి పి. వెంకటరామిరెడ్డి**
**యూత్ కాంగ్రెస్ ప్రసిడెంట్ భాస్కర్ గౌడ్**
**- పోమాల్ పల్లి గ్రామ సర్పంచ్ కృష్ణయ్య యాదవ్ ,డిప్యూటీ సర్పంచ్ రమేష్ అద్వర్యంలో విస్తృత ప్రచారం**



**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గారంటీలు, సంక్షేమ పథకాలు , అభివృద్ధి కార్యక్రమాలే ఎంపీ ఎన్నికలలో మా విజయానికి దోహదం చేస్తాయని కేశంపేట మండల కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ జడ్పిటిసి పి వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. శనివారం నియోజకవర్గంలోని కేశంపేట మండలం పోమాల్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి తరఫున విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎంపీ అంటే ఎవరో తెలియని మరియు అసలే గుర్తు పట్టని వ్యక్తి మళ్లీ ఎన్నికలలో పోటీ చేయబోతున్నారని, ఇంకొకవైపు అనేక పార్టీలు మార్చి నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చి , గద్వాలలో అంతర్గత ఒప్పందాలతో తమ పార్టీ అభ్యర్థిని కాకుండా ఇతర పార్టీ నుంచి పోటీ చేసిన తన అల్లుడిని గెలిపించుకున్న డీకే అరుణ ఇప్పుడు బీజేపీ అభ్యర్థిగా పోటీలో ఉన్నారని ఆమె తన గెలుపు కోసం కృషి చేయాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఫోన్ లు చేసి అడుగుతుందనీ, ఆమె అభ్యర్థిత్వాన్ని సొంత పార్టీ నాయకులే వ్యతిరేకిస్తున్నారని వెంకట్రాంరెడ్డి ఆరోపించారు. ఓటమి భయంతో డీకే అరుణ మా పార్టీ నాయకులు కార్యకర్తలను ప్రలోభ పెట్టాలని చూస్తున్నారని, రాజకీయ నిబద్ధత, విశ్వసనీయత, విలువలు మరిచిపోయి మోసం చేసిన ఇలాంటి నేతలను ఇక పాలమూరు ప్రజలు విశ్వసించరు స్పష్టం చేశారు. ప్రజలు మాపై ఉంచుకున్న నమ్మకాన్ని వమ్ము చేయమని ప్రజాను ఘునంగా పరిపాలన చేస్తామని అదేవిదంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, నిబద్ధత కలిగిన నాయకులు, కార్యకర్తలు ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలియ చేశారు.ఎన్నికలలో ఓటర్లు అన్ని విధాల ఆలోచించి తమను భారీ మెజార్టీతో గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తామని వెల్లడించారు.కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, రాజు, శ్రీకాంత్, కేశవులు, పర్వతాలు,శివ గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గెలుపు కొరకు, వేగం పెంచిన కాంగ్రెస్ నాయకులు...

**పోచారం 4 మే (మన సాక్షి గొంతుక)**

మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్, రాజీవ్ గృహకల్పలో, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆదేశానుసారంగా, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో, ఎంపీటీసీ కంటెస్టెడ్ అభ్యర్థి, పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ భాణవత్ లక్ష్మి కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి మద్దతుగా పోచారం మున్సిపల్, రాజీవ్ గృహకల్పలో 6వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఐదు హామీలను అమలు చేసి ప్రజలకు అందించారని, ప్రజా పాలన నడిపిస్తున్నారని, అదే విధంగా, మిగతా హామీలను కూడా దశల వారీగా అమలు చేస్తారని, మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి గెలిపిస్తే, ప్రజల సమస్యల్ని పరిష్కారానికి కృషి చేస్తారని ప్రజలకు వివరిస్తూ, మీ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుకు వేసి



మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ఓటర్లను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భాణావత్ కృష్ణ నాయక్, లలిత, మమత, సిద్దు, మంగతీయ నాయక్, శివ, అరుణ, పద్మ, సరిత, లత, తేజశ్రీ మరియు నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు బిరుదు రాజమల్లు జ్ఞాపకార్థం

**కుటుంబ సభ్యులు వాటర్ ఫ్రిడ్జ్ ని అందజేత**

**మన సాక్షి గొంతుక ఓదెల :**

ఓదెల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పెద్దపెల్లి మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు బిరుదు రాజమల్లు జ్ఞాపకార్థ వారి కుటుంబ సభ్యులు వాటర్ ఫ్రిడ్జ్ ని పేషెంట్స్ కోసం ఆసుపత్రికి అందించారు వారి ఆహ్వాన మేరకు వెళ్లి సుల్తానాబాద్ మునిసిపాలిటీ వైస్ చైర్మన్ బిరుదు సమత మరియు వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్గుండేటి ఐలయ్య యాదవ్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, బిరుదు రాజమల్లు పెద్దపల్లి ప్రాంత ప్రజలకు ఏనలేని సేవ చేశారని వారు మరణించిన తర్వాత కూడా వారి కుటుంబ సభ్యులు ఈ ప్రాంత ప్రజల గురించి ఆలోచించడం గొప్ప విషయం అని అన్నారు వారికి ఓదెల మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాల ప్రేమ్ సాగర్ రెడ్డి , పిట్టల రవి, లక్ష్మారెడ్డి కందుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

